



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించండి...


9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 263 | మే 21 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# సామాన్యుడి 'సగటు' బతుకు – పాలకుల 'కోట్ల' కొలువు

## పెరుగుతున్న ధరలు - తరుగుతున్న జేబులు




**మన దునియా,హైదరాబాద్:మే 20**

వాహనదారులపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ధరల భారాన్ని మోపింది. నాలుగు రోజుల్లోనే రెండు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం, నిన్న కాకమొన్న సిలిండర్,ధరలు సైలెంట్ గా పెరిగిపోవడం సామాన్యుడి నడ్డి విరుస్తోంది. లీటరుకు పైసల్లో పెరిగినట్టు కనిపించినా, ఇది నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులను పెంచి, మార్కెట్లో ప్రతి వస్తువు ధర ఆకాశాన్నంటేలా చేస్తోంది.

**జీతాలు పెరగవు.. ఖర్చులు తగ్గవు**

మధ్యతరగతి కుటుంబాల ఆదాయం ఏళ్ల తరబడి ఒకే చోట స్తంభించిపోతోంది. కానీ, నెలాఖరు వచ్చేసరికి చేతిలో చిల్లిగవ్వ మిగలని పరిస్థితి. చదువులు, వైద్యం, ఇంటి అద్దెలు, కరెంట్ బిల్లులు, ఇప్పుడు వీటికి తోడు ఇంధన ధరలు. సగటు జీవి తన జీవితాన్ని నెట్టుకురావడానికే అప్పులపాలు కావాల్సి వస్తోంది

**రాజకీయ నాయకుల 'రాచ'భోగాలు -- పెన్షన్ల పండగ**

సామాన్యుడు 60 ఏళ్లు దేశానికి సేవ చేసినా సరైన పెన్షన్ గ్యారెంటీ లేదు. కానీ, రాజకీయ నాయకులకు మాత్రం రూల్స్ వేరేలా ఉన్నాయి.

**కోట్లలో జీతాలు, అలవెన్సులు:**

ప్రజల సొమ్ముతో జీతాలు, (ట్రావెల్ అలవెన్స్), (డియర్నెస్ అలవెన్స్) ల పేరిట ప్రజాప్రతినిధులు పొందుతున్న లబ్ది కోట్లలో ఉంటోంది.

**ఎన్ని పదవులు ఉంటే అన్ని పెన్షన్లు:**

ఒక వ్యక్తి ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా ఎన్నిసార్లు, ఎన్ని వేర్వేరు పదవులు చేస్తే.. అన్ని పెన్షన్లు విడివిడిగా అందుకునే సదుపాయం మన వ్యవస్థలో ఉంది. ఇది సామాన్యుడిని తీవ్ర నిరాశకు గురిచేసే అంశం

దేశ ఆర్థిక భారం తగ్గాలంటే మారాల్సింది ఇదే!

రాజకీయ నాయకులను ప్రజాసేవకులు అంటారు. కానీ, వారి విలాసాలకే దేశ బడ్జెట్ లో భారీ భాగం ఖర్చవుతోంది. దేశ ఆర్థిక భారాన్ని కనీసం 80% తగ్గించాలన్నా, సామాన్యుడికి ఉపశమనం కలగాలన్నా

ఈ క్రింది మార్పులు అత్యవసరం:

**1.-నాయకుల పెన్షన్ల రద్దు/నియంత్రణ:**

ఒకే వ్యక్తికి బహుళ పెన్షన్లు ఇచ్చే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి. మాజీ ప్రజాప్రతినిధుల పెన్షన్లపై గరిష్ట పరిమితి విధించాలి.

**2.-సాధారణ ఉద్యోగులతో సమానంగా జీతాలు:**

రాజకీయ నాయకుల జీతభత్యాలు, ఖర్చులు కూడా ఒక సగటు ప్రభుత్వ ఉన్నతాధికారి లేదా ఉద్యోగి పరిమితులకు లోబడి ఉండాలి.

**3.-ఉచితాల కత్తెర:**

నాయకులకు ఇచ్చే ఉచిత విద్యుత్, ఉచిత ప్రయాణాలు, విలాసవంతమైన బంగ్లాలు, అపరిమిత ఫోన్ అలవెన్సులపై కత్తెర వేయాలి. ఈ పొదుపు చేసిన సొమ్మును నేరుగా పెట్రోల్, డీజిల్ పై సబ్సిడీలుగా మార్చాలి. పన్నులు కట్టేది సామాన్యుడు... కానీ భోగాలు అనుభవించేది పాలకులు. ఈ అసమానత తొలగినప్పుడే 'ప్రజాస్వామ్యం' అనే పదానికి నిజమైన అర్థం లభిస్తుంది. సామాన్య మధ్యతరగతి కుటుంబాల దుర్భర జీవితాలు మారాలంటే, వ్యవస్థలో పైస్థాయి నుంచి మార్పు మొదలుకావాలి

(మిగతా 2వ పేజీలో..)

# ఫ్యూచర్ సిటీ డిజైన్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి సూచనలివే..

**మన దునియా,హైదరాబాద్,మే 20**

పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీపడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్



# నేను ఇజ్రాయెల్‌లో అధ్యక్ష పదవికి పోటీ చేయవచ్చు: ట్రంప్ సరదా వ్యాఖ్య

తనకు ఇజ్రాయెల్‌లో 99 శాతం ప్రజాదరణ ఉందని వెల్లడి

నెతన్యాహూ చాలా మంచివారని కితాబు

ఇరాన్‌తో ఒప్పందానికి తొందరలేదన్న ట్రంప్



# లక్ష్మీదేవి పల్లికి లైన్ క్లియర్..!

గంగను వదలనున్న శంకరుడు..

సీఎంను కలిసి.. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలను కలిపి సాధన వైపు..

ఉద్యమాల వేదికగా మారుతున్న లక్ష్మీదేవి పల్లిపై "శంకరుడి" మార్క్..

నాటి భట్టి నుంచి నేటి కవిత దాకా ఎందరో సందర్శించిన రిజర్వాయర్ ప్రాంతం..

గళమెత్తిన వైస్ షర్మిల, కవిత, భట్టి



విక్రమార్క తదితరులు

మొత్తానికి సాకారం కానున్న స్వప్నం

(మిగతా 2వ పేజీలో..)

# రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉంది: బీజేపీ ఆగ్రహం

మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు

ఆయన వ్యాఖ్యలు ఉగ్రభాషను పోలి ఉందన్న బీజేపీ

ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని ఆరోపణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ సంస్థ 'దేశద్రోహులు' అని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలకు సూచించడం తీవ్ర దుమారం రేపింది. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుకుంటూ బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పొదుపు కోసం పిలుపునిచ్చిన ప్రధానియే వాటిని పాటించడం లేదని విమర్శించారు. రాహల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ఫ్యూచర్ సిటీ డిజైన్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి సూచనలివే..

(మొదటి పేజీ తరువాయి)

క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్‌సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటాసిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు..

## నేను ఇజ్రాయెల్‌లో అధ్యక్ష పదవికి పోటీ చేయవచ్చు: ట్రంప్ సరదా వ్యాఖ్య

అమెరికాలో తన అధ్యక్ష పదవీకాలం ముగిసిన అనంతరం ఇజ్రాయెల్‌లో కూడా ప్రధాని పదవికి పోటీ చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరదాగా అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఇజ్రాయెల్‌లో 99 శాతం ప్రజాదరణ ఉందని పేర్కొన్నారు. అందుకే అక్కడ కూడా ప్రధాని పదవికి పోటీ చేయవచ్చని చమత్కరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ చాలా మంచివారని కితాబిచ్చారు.ఏం కోరుకుంటే అది చేస్తారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో నెతన్యాహూను సరిగ్గా ట్రీట్ చేయడం లేదని వాపోయారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఒప్పందం అంశంపై కూడా ఆయన స్పందించారు. యుద్ధంపై ఇరాన్‌తో ఒప్పందానికి వచ్చే విషయంలో ఎలాంటి తొందరపాటు లేదని స్పష్టం చేశారు. ఒప్పందం కుదరకుంటే త్వరలో ఇరాన్‌పై విరుచుకుపడతామని ట్రంప్ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే.

## రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉంది: బీజేపీ ఆగ్రహం

స్పందించింది.రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉందని బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. అక్కడి నేతలు చెప్పినట్లుగానే రాహుల్ గాంధీ మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిని అవమానించడం అతడికి అలవాటుగా మారిందని అన్నారు.రాహుల్ గాంధీ భాష పాకిస్థాన్ నాయకుల భాషలా ఉందని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలుసని, రాహుల్ గాంధీ నుంచి ప్రశంసలు అవసరం లేదని విమర్శించారు. దేశంలో అశాంతిని రగల్చాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని అన్నారు. కానీ మోదీ, అమిత్ షాలకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు. ప్రధానిని అనడం ద్వారా రాహుల్ గాంధీ 140 కోట్ల మంది ప్రజలను దేశద్రోహులుగా పేర్కొన్నట్లే అన్నారు. ఆయన భాష పాకిస్థాన్, ఉగ్రవాదులను పోలి ఉందని విమర్శించారు.భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే పనిని కాంగ్రెస్ చేపట్టిందని సీనియర్ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ అన్నారు. వాస్తవానికి రాహుల్ గాంధీ ఈ రోజు ఏవైతే మాట్లాడుతున్నారో, నాడు ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. అవమానకరమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాని మోదీని దూషించడం, ఆరెస్సెస్‌ను దూషించడం వారికి పరిపాటిగా మారిందని అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు.



# లక్ష్మీదేవి పల్లికి లైన్ క్లియర్..!

**మన దునియా,జిల్లేడు చౌదరిగుడా:మే 20**

లక్ష్మీదేవి పల్లి.. షాద్ నగర్ నియోజకవర్గంలో జిల్లేడు చౌదరిగుడా మండలంలో ఒక మారుమూల గ్రామం.. కానీ అదే గ్రామం రెండు జిల్లాలకు సాగునీటిని అందించే రిజర్వాయర్ కు కేంద్రమైంది.. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైంది.. ఎన్నో ఉద్యమాలకు వేదికగా మారింది.. అటు కెసిఆర్, ఇటు రేవంత్ లాంటి ముఖ్యమంత్రి నోటమాటగా.. ఎన్నికల సమయంలో ఓట్ల వేటగా మారింది.. ఒక ఉద్యమ వేదికనే సృష్టించింది.. సాగునీటిని కోరుకుంటున్న ప్రతి రైతు ఈ పల్లె పేరు వినిపిస్తుంది.. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసంవైయస్సార్ టీపీ పార్టీ అధినేత్రి షర్మిల, కాంగ్రెస్ అధినేతలు భట్టి విక్రమార్క, వీర్లపల్లి శంకర్, టిఆర్ఎస్ అధినేత్రి కవిత, పాలమూరు ప్రాజెక్ట్ అధ్యయన వేదిక, ప్రజా కవి గద్దర్ లాంటి వారు గళమెత్తిన సందర్భాలు ఉన్నాయి.కారణం ఇక్కడ రిజర్వాయర్ ఏర్పాటు.. అయితే పుష్కరకాలంగా కేవలం మాటలకే పరిమితమైన ఈ రిజర్వాయర్ ప్రస్తుతం చేతల వైపు అడుగులు వేస్తుంది. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చొరవ, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేల కలయికతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ తో సహా పాలమూరు ఎత్తిపోతలను పూర్తి చేయాలని నిర్ణయించడంతో ఒక్కసారి మళ్ళీ అందరి దృష్టి లక్ష్మీదేవి పల్లి గ్రామం మీద పడింది.. అసలు ఏమిటి ఈ ప్రాజెక్టు.. ఇందులో లక్ష్మీదేవి పల్లి పాత్ర ఏమిటి..? ఇది ఉద్యమ వేదికగా ఎందుకు మారింది..? అన్న అంశాలలోకి వెళితే..

ఆరంభం ఇలా..

సముద్రమట్టానికి అత్యంత ఎత్తున ఉండి తేలికగా నీరు అందించగలిగే సామర్థ్యం ఉన్న ప్రాంతంగా లక్ష్మీదేవి పల్లిని గుర్తించామని, ఇక్కడ జలాశయాన్ని నిర్మిస్తే అందరికీ సాగునీరు అందుతుందని తెలంగాణ ఆవిర్భావానికి ముందే కేసీఆర్ పలుమార్లు ఈ అంశాన్ని లేవనెత్తారు. 2014 ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే కుర్చీ వేసుకుని కూర్చుని మరీ ఇక్కడ రిజర్వాయర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీనితో మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలతో పాటు నల్గొండ జిల్లాకు కూడా నీరు అందించవచ్చు అని చెప్పారు. నియోజకవర్గంలో ఇంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ ఒకటి ఏర్పాటు చేస్తామన్న హామీ అందరికీ నచ్చింది. ముఖ్యంగా రైతులు దీని మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. లక్ష్మీదేవి పల్లి పనులు ప్రారంభించక పోతే ఎన్నికల్లో ఓట్లు వేయొద్దని కూడా అప్పట్లో బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రెండుసార్లు స్థానికంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు కూడా ఓట్లు వేసి ఇక్కడి ప్రజలు పట్టం కట్టారు సీన్ కట్ చేస్తే..

ఎన్నికల హామీగానే..

పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా 90 టీఎంసీల నీరు శ్రీశైలం జలాశయం నుంచి తీసుకురావడం లక్ష్యంగా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన, ఉదండాపూర్, లక్ష్మీదేవి పల్లిలలో కలిపి మొత్తం 6 రిజర్వాయర్లు నిర్మించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా లక్ష్మీదేవి పల్లిలో అప్పటి జిల్లా కలెక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో స్థల సేకరణకు సంబంధించి గ్రామస్తులతో సమావేశాలు కూడా జరిగాయి. అయితే ఆ తర్వాత స్థల సేకరణ గాని, నిర్మాణం పనులు కానీ ఒక్క తట్ట మట్టి పడలేదు.. అడుగు ముందుకు వేయలేదు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ లో 2.8 టీఎంసీల నీటిని నిలువ ఉంచి 2.5 టీఎంసీల నీటిని వాడుకోవాలని సంకల్పించారు. ఈ రిజర్వాయర్ కు మొదట జూరాల నుంచి నీళ్లు సేకరిస్తాం అనడం, ఆ తర్వాత శ్రీశైలం జలాశయం నుంచి తెస్తామనడం ఇలాంటి మార్పులు చేయడం, డిజైన్లు మార్చడం జరిగింది కానీ పనులు మాత్రం జరగలేదు. దీనితో జనం తీవ్రంగా నిరాశకు గురయ్యారు. తర్వాత రెండు ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ దీనిని రాజకీయంగా వాడుకుంది తప్ప పని జరగలేదు. ఎన్నికల ప్రచారాలు, పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిసారి ఈ రిజర్వాయర్ గురించి ప్రస్తావించారు కానీ పనులు మొదలు పెట్టలేదు. అప్పుడు ఇక్కడ ఇద్దరు జిల్లా మంత్రులు, అత్యధిక శాతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ఈ సమస్యపై ఎవరు కూడా కెసిఆర్ ను ప్రశ్నించే సాహసం చేయలేదు. దీనితో లక్ష్మీదేవి పల్లి "కలగానే" మిగిలిపోయింది.

ఉద్యమాల వేదికగా..

లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ విషయంలో గత ప్రభుత్వం మాట తప్పడంతో ఇది ఒక ఉద్యమాల వేదికగా మారిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో సహా చాలామంది నాయకులు ఇక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అప్పటి ప్రతిపక్ష నేతగా ఇక్కడికి రావాలని ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. ఇక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలుమార్లు ఇక్కడ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలంటూ ఆందోళన చేశారు. కుర్చీ వేసుకొని పని చేయిస్తానన్న కేసీఆర్ తీరని నిరసిస్తూ అక్కడ కుర్చీ వేసి ఆందోళన చేశారు. బిజెపి నాయకులు కూడా పలుమార్లు ఇక్కడికి వచ్చి ఆందోళన నిర్వహించారు. ఇక ఈ ప్రాజెక్టు కోసమే ప్రత్యేకంగా పాలమూరు ఉద్యమ వేదిక అవతరించింది. ఇందులో భాగస్తులు అయిన రాజేందర్ రెడ్డి, రాఘవులు, టీజీ శ్రీనివాస్ పాలమూరు ప్రాజెక్టుల సాధన కమిటీగా ఏర్పాటు పోరాటం ప్రారంభించారు. ఇటీవల ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్యేలను, మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా రెండేళ్లయిన పనులు జరగకపోవడంతో గతంలో వైఎస్సార్సీపీ తరఫున షర్మిల పాదయాత్రలో భాగంగా ఈ ప్రాంతాన్ని సందర్శించగా, తాజాగా టిఆర్ఎస్ అధినేత కవిత కూడా ఇక్కడ కార్యక్రమాన్ని నిర్వహించి అటు బీఆర్ఎస్ ను, ఇటు కాంగ్రెస్ ను తీవ్రంగా విమర్శించారు. ఇది ప్రమాదకరంగా పరిణమిస్తుండడంతోనే తమ హామీల జాబితాలో కూడా ఇది ఉండడంతో ఉమ్మడి జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలు ఇక సాధన వైపు ఉపక్రమించారు.

శంకరుడి అడుగులు..

గతంలో రిజర్వాయర్ కోసం ఉద్యమం చేయడమే కాకుండా తాను అధికారంలోకి వస్తే పోరాడి ఈ రిజర్వాయర్ ను నిర్మించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొదటినుంచి ముఖ్యమంత్రిని కలవడం, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలను కలవడం ద్వారా తన వంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇతర ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిధుల విడుదల లో ఎలాంటి జాప్యం ఉండదని వేగంగా భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్టు పూర్తి చేయాలని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని దీనిపై చర్చించారు. మరోసారి ఈనెల 23వ తేదీన రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశాన్ని నిర్వహించాలని సంకల్పించారు. ఈ క్రమంలోనే ఎత్తిపోతలలో పక్కన పెట్టిన లక్ష్మీదేవి పల్లి జలాశయాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే శంకర్ కోరారు. దీనికి కూడా మంత్రి నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీనితో గత కొన్ని నీళ్లు గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన పోరాటంతో పాటు, రైతులు, ఉద్యమకారులు చేసిన పోరాటం కూడా ఫలించడం విశేషం.

గద్దర్.. ఓ జ్ఞాపకం..

ప్రజా కవిత ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సాధించిన గద్దర్ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ విషయంలో ఒక జ్ఞాపకంగా మిగిలిపోతాడు. ఎందుకంటే ఆయన మరణానికి కొద్ది నెలల ముందే ఆయన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను సందర్శించి ఇక్కడ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పర్యటనలో భాగంగా గద్దర్ ఎమ్మెల్యే విలపల్లి శంకర్ తో కలిసి ఇక్కడికి పాదయాత్ర చేశారు. ఆ తర్వాత కొంతకాలానికి గద్దర్ మరణించాడు. గద్దర్ చేసిన ఆఖరిపోరాటంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ మిగిలిపోతుంది. ప్రజా కవిని గౌరవించే ప్రతి ఒక్కరికి ఇది ఒక మరపురాని జ్ఞాపకం. చరిత్రలో లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ఏర్పాటు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి మిగిలిపోతుంది అని చెప్పవచ్చు..

# నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు: బండి సంజయ్

**కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి**

**కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న**

**కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్**

నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు.తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్న మెడికల్ దుకాణాల బంద్!

**మన దునియా,హైదరాబాద్:మే 20**

ఆన్లైన్ ఫార్మసిలా అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఫార్మసీ వ్యాపార రంగాల పిలుపు మేరకు బుధవారం దేశవ్యా ప్తంగా మెడికల్ దుకాణాల బంద్ కొనసాగుతుంది, ఈ బంద్ ప్రభావం తెలుగు రాష్ట్రాలపై కూడా పడింది,తెలంగాణలో దాదాపు 25 వేలకు పైగా దుకాణాలు మూతపడగా, ఒక్క హైదరాబాద్ నగరం లోని 12 వేల మెడికల్ షాపులు ఈరోజు తెరుచుకోలేదు, ఆన్లైన్ మందుల అమ్మకాల వల్ల మెడికల్ షాపుల వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, దీనిపై ఆధారపడిన కోట్ల మంది జీవనోపాధి ప్రమాదంలో పడిందని అసోసి యేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.దీంతో పాటు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లలో ఫిజికల్ వెరిఫికేషన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. కొందరు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించిన నకిలీ ప్రిస్క్రిప్షన్లతో యాంటీ బయాటిక్స్, మత్తు కలిగించే మం దులను సులభంగా పొందుతు న్నారని, ఇది ప్రజారో గ్యానికి తీవ్ర ముప్పని అంటున్నారు.పెద్ద పెద్ద కార్పొరేట్ ఆన్లైన్ సంస్థలు మందులపై భారీగా డిస్కౌంట్లు ఇస్తూ మార్కెట్ను శాసిస్తున్నాయని, దీనివల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చిన్న మెడికల్ షాపుల యజమానులు తీవ్రం గా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోవిడ్–19 సమయం లో మందుల హోమ్ డెలివరీ కోసం కేంద్ర




ప్రభుత్వం తాత్కాలి కంగా తెచ్చిన అత్య వసర నోటిఫికేషన్లను (GSR 220(జు), GSR 817(E)) ఇప్పటికీ కొనసాగించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆ నిబంధనలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలంగాణ డ్రగ్గిస్ట్స్ అండ్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గుప్తా మీడియాకు తెలిపారు.

# హైదరాబాదులో వికాస్ గ్యాంగ్!

**వ్యాపారి భార్య నుంచి భారీగా నగలను దోపిడీ..!**

**మన దునియా,హైదరాబాద్:మే 20**

బంగారు కాంతుల వెనుక... కారుచీకటి నీడలు...వ్యాపారి గుండెలో... మొదలైన భయాందోళనలు.. వికాస్ గ్యాంగ్ విసిరిన వల... తప్పించుకోలేని ఉచ్చు,ధన దాహం కోసం... మానవత్వాన్ని మరిచిన కక్కుర్తి హైదరాబాదులోని వికాస్ గ్యాంగ్ కలకలం సృష్టించింది.

**కిరాతక గ్యాంగ్ తెగింపు బంగారు వ్యాపారి కిడ్నాప్...**

శాంతియుత నగరంలో... అశాంతి రేపిన ఘటన,నమ్మించి నట్టేట ముంచిన... కిరాతక గ్యాంగ్ తెగింపు బంగారు వ్యాపారి కిడ్నాప్ ఉదంతానికి దారి తీసింది.

**హైదరాబాదులో ఘటన...**

హైదరాబాద్లో కిడ్నాప్ గ్యాంగ్స్ రెచ్చిపోతున్నాయి. పంజాగుట్టలోని ఓ బంగారు వ్యాపారిని వికాస్ గ్యాంగ్ కిడ్నాప్ చేసింది.నగరంలో కిడ్నాప్ గ్యాంగ్స్ రెచ్చిపోతున్నాయి. పంజాగుట్టలోని ఓ బంగారు వ్యాపారిని వికాస్ గ్యాంగ్ కిడ్నాప్ చేసింది. తాము రూ.2.75 లక్షలతో కొనుగోలు చేసిన నెక్లెస్లో నకిలీ రాళ్లు ఉన్నాయంటూ ఆ వ్యాపారిపై సదరు గ్యాంగ్ దాడి చేసింది. అనంతరం ఆ బంగారు వ్యాపారిని బెదిరించి రూ. 4 లక్షల నగదును తమ ఖాతాలోకి ఈ గ్యాంగ్ బదిలీ చేయించుకుంది.

**అనంతరం ఏటీఎం వద్దకు...**

అనంతరం ఏటీఎం వద్దకు తీసుకెళ్లి.. మరో రూ. లక్షను అతడి ఖాతా నుంచి నగదు విత్ డ్రా చేయించిందీ గ్యాంగ్. ఆ తర్వాత బంగారు వ్యాపారిని



ఇంటికి తీసుకెళ్లి.. అతడి కుటుంబ సభ్యులను బెదిరించింది. వ్యాపారి భార్య నుంచి భారీగా నగలను ఈ కిడ్నాప్ గ్యాంగ్ తీసుకుంది. దాంతో వ్యాపారి భార్య స్పృహ తప్పి పడిపోయింది. అక్కడి నుంచి కిడ్నాప్ గ్యాంగ్ పరారైంది.

పంజాగుట్ట పోలీసులను ఆశ్రయించిన బంగారు వ్యాపారి కుటుంబం

దాంతో పంజాగుట్ట పోలీసులను బంగారు వ్యాపారి కుటుంబం ఆశ్రయించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బంగారు వ్యాపారి నివాసం పరిసర ప్రాంతాల్లో సీసీ టీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పడుతున్నారు. అలాగే వ్యాపారి షాపుతోపాటు చుట్టు పక్కల ప్రాంతాల్లోని సీసీ టీవీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరో వైపు.. అత్తాపూర్లో మహిళను కొందరు కిడ్నాప్ చేశారు. దీనిపై కూడా పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్





**ఖానాపూర్ ఆర్సి మన దునియా మే;20.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోడౌన్, మొర్రిగూడలోని రాఘవేంద్ర రైస్ మిల్ గోడౌన్, చింతగూడ ప్యాక్స్ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ, తరలింపు, తూకం ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, చెల్లింపులు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## గవిచర్ల తెలంగాణ మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ


**సంగెం మే 20 మన దునియా**

మండలంలోని కవి చర్ల మోడల్ స్కూల్ కళాశాల నందు 2026 27 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి మంగళవారం తెలిపారు. ఎంపీసీలో 40 సీట్లు, బైపిసి లో 40 సీట్లు, ఏసీఇ లో 40 సీట్లు, సీసీలో 40 సీట్లు, నాలుగు గ్రూపులకు గాను మొత్తం 160 సీట్లు ఉంటాయని మీ సేవలో ఆన్లైన్ ద్వారా గాని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ప్రారంభం ఈనెల 13 నుంచి చివరి తేదీ ఈ నెల 25 వరకు స్వీకరించానన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈనెల 27 న ప్రకటిస్తారు. ఐటీ, బ్యూటిషన్, ఒకేషనల్ విద్య బోధన కలదు, అని తెలిపారు. అన్ని గ్రూపులకు సంబంధించిన విశేషమైన అనుభవం కలిగిన అద్భుతమైన ఫ్యాకల్టీ ఉందని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు కోడెం సాంబయ్య 9492 64 3013, గణేష్ కుమార్ 8374977904

## యువతకు చల్లా ధర్మారెడ్డి పిలుపు..

**సంగెం 20 మన దునియా**





కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ సంగెం లో 3,400 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వరంగల్ కలెక్టర్ తెలపడం పరకాల ప్రాంత యువతకు శుభపరిణామమని మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా ధర్మారెడ్డి గారు తెలిపారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తాము చేసిన నిరంతర కృషి ఫలితంగానే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటైందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన పరిశ్రమల వల్లే వేలాది ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని చల్లా ధర్మారెడ్డి గారు పిలుపునిచ్చారు.

## ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తు కేంద్రం లో భారీ అగ్ని ప్రమాదం!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:మే 20**



కరీంనగర్ జిల్లా కేంద్ర పరిధిలోని ట్రాన్స్ఫా ర్మర్ల మరమత్తుల కేంద్రంలో ఈరోజు ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవిం చింది. ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులతో పాటు, స్పేర్ పార్ట్స్, ట్రాన్స్ ఫార్మర్లలో వినియోగించే ఆయిల్ డ్రమ్ములు నిల్వచోట ఈ అగ్ని ప్రమాదం జరిగింది,ఎండ తీవ్రతతో గాలి వ్యాప్తి అధికంగా ఉండడంతో మంటలు వేగంగా వ్యాప్తి చెందా యి.ఈ ఘటనలో మంటలు ఆయిల్ డ్రమ్ములను చుట్టు ముట్టాయి. వేడిధాటికి భారీ శబ్దంతో ఆయిల్ డ్రమ్మలు ఒక్క సారిగా పేలి ఆయిల్ చిమ్మడం తో మంటల వ్యాప్తి అధికమైంది. దీంతో సమీపంలో ఉన్న స్థానిక ఇండ్ల వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ అధికారులు అగ్నిమాపక శాఖ అధికారు లకు సమాచారం అందించి మంటలు ఆర్పేశారు.

## కిశోర బాలికలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:మే 20**

మహిళలతో పాటు, కిశోర బాలికలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీకారం చుట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా... ఈరోజు నుండి మే 23 వరకు నిర్వహించను న్న కిశోర బాలికల ప్రత్యేక ఆరోగ్య శిబి రాన్ని ఈరోజు జమ్మి కుంట పాత మున్సి పల్ కార్యాలయంలో ఆయన ప్రారంభించా రు.కిషోరా బాలికలకు మెప్మా,వావిలాల ప్రాథ మిక వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్యులు చందన, బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ శ్రవణ్ కుమా ర్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ చందన,మాట్లాడుతూ, 15–18 సంవత్సరాలు ఉన్న కిషోరా బాలిక లకు హిమోగ్లోబిన్, షుగర్ వంటి పరీక్షలు నిర్వించినట్లు వారు తెలిపారు. బాలికలు విధిగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాల న్నారు. బాలికలకు ఎటువంటి సందేహాలు ఉన్న నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ మొలుగు చందన, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, కొండపాక సదానందం హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏ ఎన్ ఎం రాధ, మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి, అర్పిలు, ఆశ వర్కర్ల తో పాటు కిషోరా బాలికలు పలువురు పాల్గొన్నారు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం


# అర్ధరాత్రి హైదరాబాద్ లో థార్ కారులో యువతి కిడ్నాప్








**అత్తాపూర్ లో ఘటన కలకలం..!!**

**మన దునియా,హైదరాబాద్:మే 20**

హైదరాబాద్‌లో మళ్లీ మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. అత్తాపూర్‌లోని జోయ్ హాస్పిటల్ ఎదురుగా మంగళవారం అర్ధరాత్రి ఓ యువతిని నంబర్ ప్లేట్ లేని థార్ కారులో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. పోలీసులు వెంబడించినా నిందితులు తప్పించుకున్నారు. అందిన సమాచారం మేరకుజోయ్ హాస్పిటల్ ఈఆర్ బ్లాక్ వెనుక భయంతో పరుగెత్తుకు వచ్చిన ఓ యువతి, 'నన్ను కాపాడండి.. వాళ్లు నన్ను వెంబడిస్తున్నారు' అంటూ బాత్రూంలో దాక్కుంది.హాస్పిటల్ సిబ్బంది గమనించే లోపే, బయట ఆపి ఉన్న నంబర్ ప్లేట్ లేని థార్ కారు నుంచి కొందరు వ్యక్తులు వచ్చారు. 'మా అమ్మాయి' అంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, యువతిని బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని పరారయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు వెంటనే కారును ఛేజ్ చేశారు. అత్తాపూర్ నుంచి ఆరంఘర్ చౌరస్తా వరకు వెంబడించినా, నిందితులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్నారు. కారుకు నంబర్ ప్లేట్ లేకపోవడం కేసులో సవాల్‌గా మారింది.అయితే పోలీసుల దర్యాప్తులో కీలక ఆధారాలను గుర్తించినట్లుగా తెలుస్తుంది. కిడ్నాప్‌కు ముందు యువతి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో రాత్రి సమయంలో వాటర్ బాటిల్, చాక్లెట్స్ కొన్నట్లు సీసీటీవీ లో రికార్డ్ అయింది. ఫోన్ పే ట్రాన్సాక్షన్ ఆధారంగా ఆమె ఫోన్ నంబర్‌ను పోలీసులు ట్రేస్ చేశారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా పెంచాం అని పోలీస్ అధికారులు అంటున్నారు.

**పబ్లిక్ ప్లేస్‌లో జరిగిన ఈ ఘటనతో..?**

హైదరాబాద్ అత్తాపూర్ నడిరోడ్డుపై, అందులోనూ హాస్పిటల్ లాంటి పబ్లిక్ ప్లేస్‌లో జరిగిన ఈ ఘటన నగరంలో మహిళల భద్రతపై మళ్లీ ఆందోళన రేకెత్తిస్తోంది. వెలుగులు జిమ్మే హైదరాబాద్‌లో చీకటి కోణాలు బయటపడుతుండడం కలవరపెడుతోంది. పోలీసులు నిందితులను త్వరగా పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచన మేరకు**



**ములుగు జిల్లా మే 20 మన దునియా**

గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేల్పుగొండ ప్రకాష్ ఆధ్వర్యంలో మద్దినేని నాగేశ్వరరావు భార్య మద్దినేని లక్ష్మి గారు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని చెప్పి అశోక్ అన్నగారు హామీ ఇవ్వడం జరిగింది అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా 6000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ గారు మరియు మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి నరేందర్ రెడ్డి మరియు బోనగాని సారయ్య మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తెల్ల హరిప్రసాద్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల్ల వెంకటేష్ మరియు గ్రామ వార్డు సభ్యుడు శివరాత్రి రజిత బిక్షపతి మరియు యూత్ నాయకులు బండమీది అశోక్ మరియు ఎండి రఫీ తదితరులు పాల్గొనడం జరిగింది

## తెలంగాణలో మళ్లీ పెరగనున్న మద్యం ధరలు!

**మన దునియా,హైదరాబాద్:మే 20**



తెలంగాణ మద్యం ప్రియులు మందు తాగకుండానే మత్తె క్కించే షాక్ ఇవ్వ నుంది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మద్యం ధరలను పెంచేందుకు రేవంత్ రెడ్డి, సర్కార్ తీవ్రంగా కసరత్తు చేస్తుంది, ఈ మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ తర్వాత ఈ మద్యం ధరలు అమల్లోకి రానున్నాయి. రాష్ట్రంలో విక్రయించే అన్ని రకాల మద్యం బ్రాండ్లపై కనీసం 10 శాతం నుండి 15% మేర ఈ ధరలను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర ఆదాయాన్ని పెంచు కోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకోబోతు న్నట్లు తెలుస్తుంది,పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలు ఆమాంతం పెరిగాయి. దీంతో మద్యం సీసాల తయారీకి అవసర మైన ఎల్పీజీ సహజ వాయువు కొరత ఏర్పడింది. గ్లాస్ బాటిళు ,, రవాణా ఖర్చులు, ప్యాకింగ్ మెటీరియల్స్ ధరలు భారీగా పెరిగాయి. దీంతో తాము నష్టపోతున్నామని, ధరలను సవరించా లని డిస్టిలరీలు, బ్రేవరీస్ కంపెనీలు గతేడాది కాలంగా ప్రభుత్వంపై ఒత్తిడి మరింత పెంచడంతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు తెలుస్తుంది.

## జూన్ 21 న మళ్ళీ నీట్ - యూజీ పరీక్ష!

**మన దునియా,హైదరాబాద్:మే 20**

దేశవ్యాప్తంగా వివాదా లకు కేంద్రబిందువైన నీట్ యూజీ 2026 పరీక్షపై కీలక అప్డేట్ వెలువడింది. ప్రశ్న పత్రం లీకేజీ, అవకత వకల ఆరోపణలతో రద్దైన ఈ పరీక్షను తిరిగి నిర్వహించేం దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కొత్త తేదీని ప్రకటించింది. జూన్ 21, ఆదివారం దేశ వ్యాప్తంగా రీ–ఎగ్జామ్ నిర్వహించనున్నట్లు ఎన్‌టీఏ అధికారికంగా వెల్లడించింది.జూన్ 21న జరుగు తున్న నేపథ్యంలో ఏర్పట్లపై కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,మంగళవారం సాయంత్రం ఉన్నంత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు. కఠిన భద్రత నిబంధనల మధ్య ఈ పరీక్షలను పగడ్బందీ గా నిర్వహించాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.మే 3న నిర్వహించిన నీట్– పరీక్ష ప్రశ్న పత్రం లీక్ ఆరోపణలు రావ డంతో పరీక్ష రద్దయిన సంగతి పాఠకులకు తెలిసిందే, గత పరీక్ష ప్రక్రియలో గుర్తించిన లోపాలు మళ్ళీ తలెత్త కూడదని అధికారు లను ఆదేశించారు.ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం, అడ్మిట్ కార్డులు, పరీక్షా కేంద్రాల వివరాలను త్వరలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచ నున్నట్లు తెలిపింది.



# తెలంగాణ లో రెండు మూడు రోజులపాటు మస్తు ఎండలు!

**జాగ్రత్తలు పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచన!**

**మన దునియా,హైదరాబాద్:మే 20**



తెలంగాణ వ్యాప్తంగా రెండు మూడు రోజుల పాటు.. గరిష్ట ఉష్ణోగ్ర తలు అత్యధికంగా నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది, ఉత్తర తెలంగాణ ప్రాంత జిల్లాల్లో చాలా చోట్ల 45 డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నట్లు హెచ్చరిం చింది... రోజురోజుకూ ఎండల తీవ్రత, వడగాడ్పులు ప్రమాదకర స్థాయికి చేరుకుంటుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్ర మత్తమైంది. ముఖ్యం గా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణో గ్రతలు నమోదవుతు న్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేప థ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో మారు తున్న వాతావరణ పరిస్థితులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ, అన్ని జిల్లాల కలెక్టర్ల ను అలర్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,ను సీఎం ఆదే శించారు.తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, అవసరమైన అత్య వసర మందులను భారీగా అందుబాటు లో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. వడదెబ్బ బారిన పడిన బాధితులకు ఆసుపత్రుల్లో తక్షణమే మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక వార్డులను, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. వేసవి కాలంలో ప్రజల కు అత్యంత అవసర మైన తాగునీరు, కరెంట్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికా రులకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఎండల దృష్ట్యా విద్యుత్ వినియోగం పెరిగినా లోడ్ షెడ్డింగ్ లేకుండా చూడాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలతో ముందు కు వెళ్లాలని సూచిం చారు. మున్సిపాలిటీ లు, కార్పొరేషన్ల పరిధి లో ప్రజల దాహార్తిని తీర్చడానికి తక్షణమే చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ముదురు తున్న వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని ముఖ్యమం త్రి కోరారు. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ప్రయా ణాలు చేయవద్దని, ఇళ్లలోనే ఉంటూ సురక్షితంగా ఉండా లని రేవంత్ రెడ్డి, విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలు, నిరు పేదల విషయంలో అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకో వాలని సీఎం సూచించారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

**వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెట్, అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్**

**రైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**

**వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ**

**ప్రత్యేక తనిఖీలు, విజిలెన్స్ నిఘా పెంపుకు ఆదేశాలు**

**జిల్లాల వారీగా ఎరువుల స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్**

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**మన దునియా,అమరావతి, మే 20 :**

రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులను అక్రమంగా పక్కదారి పట్టించడం, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించడం, బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు సరైన సమయంలో నాణ్యమైన ఎరువులు అందకుండా కొరత సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, పరిశ్రమలకు మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లు, మధ్యవర్తులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీకి మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్, అనధికార విక్రయాలు, పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఎరువుల మళ్లింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరంలో మే 4వ తేదీ నుండి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అమలు విభాగం చేపట్టిన కఠిన చర్యలను మంత్రి వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల డీలర్లకు 182 షోకాజ్ నోటీసులు జారీ చేశారు, 80 ఎరువుల లైసెన్సులను సస్పెండ్ చేశారు, 1 ఎరువుల లైసెన్సును రద్దు చేశారు, సెక్షన్ 6-ఎ కింద 1 కేసు నమోదు చేశారు, రూ.707 లక్షల విలువైన 3372 మెట్రిక్ టన్నుల ఎరువులను నిర్బంధించారు, రూ.5 లక్షల విలువైన 2 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.



ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, రైతులకు అందకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎరువులను పక్కదారి పట్టించినట్లు రుజువైతే సంబంధిత డీలర్ల లైసెన్సులు వెంటనే రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా, ఈ వ్యవహారాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వ్యవసాయ శాఖ అధికారులపైనా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకే జిల్లాలో సంబంధిత అధికారుల పరిధిలో ఎరువుల అమ్మకాల్లో పునరావృతంగా అవకతవకలు, నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూస్తే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేసే అధికారాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్లకు (జేడీలు) అప్పగించినట్లు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. రైతులకు సరైన సమయంలో, సరిపడా పరిమాణంలో నాణ్యమైన ఎరువులు అందేలా జిల్లా వారీగా స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్ నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ నియంత్రణ కోసం విజిలెన్స్ విభాగం, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల నిఘాను మరింత పెంచుతున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, రైతుల ప్రయోజనాల రక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

# పెట్రోల్ ధరల పెంపుపై కాంగ్రెస్ ఆగ్రహం





**మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతోందని ఆరోపిస్తూ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# సరస్వతీ అంత్య పుష్కరాలకు ఘనంగా ఏర్పాట్లు.. భక్తులకు సీఎం శుభాకాంక్షలు

**మన దునియా,హైదరాబాద్:మే 20**

భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు.

భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది..



## పెళ్లయి ఇద్దరు బిడ్డలు కలిగిన తర్వాత భర్త సోదరుడుతో అక్రమ సంబంధం... ఆ తర్వాత భర్తను వదిలేసి అతనితో కాపురం పెట్టింది.

**మన దునియా,గుజరాత్,అహ్మదాబాద్: మే 20**




ఆ తర్వాత కొన్నాళ్ళకి పక్కింటి వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. అభ్యంతరం చెప్పాడని,రెండో భర్తను హత్య చేసింది.ఆతర్వాత ఆ ప్రియుడుతో వేరే చోటికి వెళ్లి అక్కడ కాపురం పెట్టింది . అక్కడ కూడా వేరే వ్యక్తితో అక్రమ సంబంధం మళ్లీ ఇతడు హత్య.. ఇలాగే అక్రమ సంబంధం మీద అక్రమ సంబంధం.. ఆమె రూటే వేరు. కొన్ని వివాహ సంబంధాలలో ,మహిళల్లో మానసిక హింస ప్రవృత్తి, అక్రమ సంబంధాలపై మోజు ఎలా పెరిగిపోతున్నాయో ఈ సంఘటన ఉదాహరణ. గుజరాత్ లోని.అహ్మదాబాద్ కు చెందిన జాగృతి అనే మహిళకు సుఖదేవగిరి అనే వ్యక్తితో పెళ్లి అయింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారుమీ కొంతకాలానికి ఆమెకు సుఖదేవగిరి సోదరుడు శాంతగిరితో అక్రమ సంబంధం కలిసింది. దీంతో అతనిని వదిలేసి మరిదితో సహా పరార్ అయిపోయింది..వేరే ఊరిలో కాపురం పెట్టింది. అక్కడ కూడా ఇంటి పక్కనే ఉండే భరత్ అనే వ్యక్తితో మళ్లీ అక్రమ సంబంధం పెట్టుకుంది. ఈ అక్రమ సంబంధం భర్తకు తెలిసి మందలించాడు. తనను మందలించాడన్న కోపంతో ప్రియుడుతో కలిసి ఒక వ్యూహం ప్రకారం రెండో భర్తను చంపేసింది. ఆ తర్వాత రెండో భర్తను చంపేందుకు సుపారీ ఇచ్చి కిరాయి కుదుర్చుకున్న దీపక్ అని వ్యక్తితో మళ్లీ ప్రేమాయణం మొదలుపెట్టింది . దీంతో దీపక్. సాయంతో మూడో ప్రియుడిని లేపెద్దామనుకునే. లాగా రెండో భర్త శవం బయటపడి, కుట్ర. మొత్తం బయటపడి, అందరూ జైలు పాలయ్యారు.

## దేశవ్యాప్తంగా కెమిస్టుల బంద్

## విజయవంతం,జమ్మికుంటలో ప్రశాంతంగా నిర్వహణ

**మన దునియా హుజురాబాద్ నియోజకవర్గం**



దేశవ్యాప్తంగా అల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఐఓసీడీ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన ఆల్ ఇండియా కెమిస్టుల బంద్ జమ్మికుంట పట్టణంలో విజయవంతంగా కొనసాగింది. ఆన్లైన్ ద్వారా విచ్చలవిడిగా మందుల విక్రయాలు, నకిలీ ఔషధాల పెరుగుదల, మాదకద్రవ్యాల దుర్వినియోగం వంటి సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ కెమిస్టులు బంద్ చేపట్టారు.ఆన్లైన్ ఫార్మసీల నియంత్రణ లేకపోవడం వల్ల యువత చెడు ప్రభావాలకు గురవుతోందని, నకిలీ మందుల విక్రయాలతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని కెమిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జమ్మికుంట కెమిస్ట్స్ డ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో బంద్ నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బంద్ విజయవంతానికి సహకరించిన జమ్మికుంట కెమిస్ట్రీ సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పైడిమర్రి వెంకటేశ్వర్లు, కె.ఆర్.వి. నరసయ్య, వెంకన్న, భాస్కర్ లింగం, శ్యామ్ కిషోర్, రమేష్, దేవేందర్, సత్యం, ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేశాం: బండి సంజయ్

**మన దునియా,హైదరాబాద్:మే 20**

బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏమైనా మాట్లాడొచ్చని.. కానీ తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనను తిరస్కరించారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను తామే అంతం చేశామని అన్నారు. ఆయన కుటుంబ పాలన, గడీల రాజకీయాలను బద్దలు కొట్టామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు..



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఈ సమస్య ఉన్నా సరైన తిండి తింటే బరువు తగ్గడం పెద్ద కష్టమేం కాదట



పీసీఓఎస్ ఒకసారి వచ్చిన తర్వాత చాలా కాలం పాటు సమస్యలు కలిగిస్తుంది. ఇది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా బరువు పెరగడం చాలా సాధారణం. కొంతమంది మాత్రం బరువు తగ్గలేమనుకుంటారు. కానీ ఇది కరెక్ట్ కాదు. సరైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పులతో బరువును తగ్గించవచ్చు.పీసీఓఎస్ ఉన్న వారిలో ఇన్సులిన్ హార్మోన్ సరిగా పని చేయదు. దీని వలన గ్లూకోజ్ స్థాయిలు పెరిగి శరీరానికి ఇన్సులిన్ తగిన విధంగా స్పందించదు. దీని ఫలితంగా శరీరం కొవ్వును నిల్వ చేసుకుంటుంది. ఇలా శరీర బరువు పెరుగుతుంది. అయితే ప్రతిరోజూ తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల బరువును తగ్గించవచ్చు.పొట్టలో ఉండే మంచి బ్యాక్టీరియా జీర్ణక్రియను మెరుగుపరచి బరువును నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. కానీ పీసీఓఎస్ ఉన్నవారిలో ఈ మంచి బ్యాక్టీరియా తక్కువగా ఉంటుంది. అందుకే పెరుగు, చద్దన్నం, పచ్చళ్ళు, ఇడ్లీ, దోసె లాంటి పులియబెట్టిన పదార్థాలు తీసుకోవడం మంచిది.ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తినడం వల్ల ఎక్కువసేపు ఆకలేయదు. ఇది ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తుంది. హార్మోన్ల సమతుల్యత కూడా చక్కబడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశాలు పెరుగుతాయి. ఓట్స్, బ్రొకోలి, అవకాడో, బెర్రీస్, తృణధాన్యాలు, యాపిల్స్ వంటి ఫలాలు తినడం మంచిది.పీసీఓఎస్ ఉన్నవారిలో శరీర వాపు ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా వాపు ఉండడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. దీన్ని తగ్గించేందుకు మెడిటెరేనియన్ డైట్ ఉపయోగపడుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆలివ్ నూనె వంటివి ఉండాలి. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలను ఆహారంలో చేర్చటం శరీరానికి మేలు చేస్తుంది. కొవ్వులంటే బరువు పెరుగుతుందనే భయం చాలా మందిలో ఉంటుంది. కానీ మంచి కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. అవకాడో, ఆలివ్ నూనె, నట్స్, కొబ్బరి నూనె వంటివి తినడం వల్ల ఆకలిని తగ్గించవచ్చు. దీని వలన బరువు తగ్గడం సులభమవుతుంది. కేవలం క్యాలరీలు తగ్గిస్తే సరిపోదు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, జంక్ ఫుడ్ నుంచి దూరంగా ఉండాలి. గుడ్లు, పాలు, మాంసం, చేపలు లాంటి ప్రోటీన్ ఉన్న ఆహారం తినడం వల్ల ఎక్కువ సేపు ఆకలేయదు. ప్రతివారం కనీసం మూడు రోజులు బరువులెత్తే వ్యాయామాలు చేయడం వల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు కరిగిపోతుంది. పూర్తి నిద్ర, ఒత్తిడి తగ్గించే యోగా, ధ్యానం చేయడం వల్ల కూడా బరువు తగ్గడంలో సహాయం చేస్తాయి.

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. ప్రతి పండుకు తగిన ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో పెట్టడం వల్ల వాటి పోషకాలు తగ్గిపోతాయి. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి: ఎస్పీ రాజేష్ చంద్ర









**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నెలవారీ సమీక్ష నిర్వహించారు.

**బక్రీద్ సందర్భంగా..**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు చేపట్టి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఆయన.. ప్రతి కేసులో సాక్షులు, ముద్దాయిలకు సమన్లు తప్పనిసరిగా అందేలా చూసి నేరస్తులకు త్వరగా శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై గట్టి నిఘా ఉంచాలని, వారి వివరాలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసులను పోలీస్ స్టేషన్ వారీగా సమీక్షించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

**పెండింగ్? కేసులపై ప్రత్యేక దృష్టి..**


పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ అన్నారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, కొత్త కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై నేరాల్లో వేగవంతమైన విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బెట్టింగ్‌ను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (స్సాఫీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (స్సాఫీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number



# పాక్‌పై చారిత్రక సిరీస్ విజయం.. డబ్ల్యూటీసీ స్టాండింగ్స్‌లో భారత్‌ను దాటేసిన బంగ్లాదేశ్

**పాకిస్థాన్‌పై టెస్టు సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసి చరిత్ర సృష్టించిన బంగ్లా**

**వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో భారత్‌ను అధిగమించి ఐదో స్థానానికి చేరిక**

**ఆరో స్థానానికి పడిపోయిన టీమిండియా.. ఎనిమిదో స్థానంలోనే పాకిస్థాన్**

**పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం**



పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శనతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. సిల్హెట్ వేదికగా జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి, రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయంతో ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2027 స్టాండింగ్స్‌లో బంగ్లాదేశ్ అనూహ్యంగా భారత్‌ను వెనక్కి నెట్టి ఐదో స్థానానికి ఎగబాకింది. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ విన్-లాస్ పర్సంటేజ్ 58.33 శాతానికి చేరుకుంది. దీంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. మరోవైపు ఇప్పటివరకు 9 టెస్టులాడి 4 విజయాలు, 4 ఓటములు, ఒక డ్రాతో 48.15 శాతం పాయింట్లతో ఉన్న టీమిండియా ఆరో స్థానానికి పడిపోయింది. ఈ సిరీస్‌లో ఓటమితో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలోనే కొనసాగుతోంది. ఈ ఏడాది భారత్ ఇప్పటివరకు ఒక్క టెస్టు మ్యాచ్ కూడా ఆడలేదు. త్వరలో ఆఫ్ఘనిస్థాన్‌తో ఒక టెస్టు ఆడనున్నా, అది డబ్ల్యూటీసీ సైకిల్‌లో భాగం కాదు. ఇవాళ మ్యాచ్ చివరి రోజు ఆట ప్రారంభమైన కొద్దిసేపటికే బంగ్లాదేశ్ బౌలర్లు పాకిస్థాన్ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికారు. 437 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 316/7తో ఐదో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన పాకిస్థాన్, మరో 42 పరుగులు మాత్రమే జోడించి 358 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ మహమ్మద్ రిజ్వాన్ (94) చివరి వరకు పోరాడినప్పటికీ, సెంచరీకి కేవలం ఆరు పరుగుల దూరంలో ఔటయ్యాడు. రిజ్వాన్ ఔటైన తర్వాత పాక్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఈ మ్యాచ్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ 6 వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. చివరి రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ప్రమాదకరంగా మారుతున్న రిజ్వాన్‌ను షోరిఫుల్ ఇస్లామ్ ఔట్ చేయడంతో బంగ్లా విజయం ఖాయమైంది. పాకిస్థాన్‌పై స్వదేశంలో బంగ్లాదేశ్‌కు ఇదే మొట్టమొదటి టెస్టు సిరీస్ విజయం కావడం విశేషం. 2024లో పాకిస్థాన్ గడ్డపై 2-0తో సిరీస్ గెలిచిన బంగ్లా, ఇప్పుడు స్వదేశంలోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేసింది.

# భారత టీ20 కెప్టెన్ రేసులో శ్రేయస్ అయ్యర్: రికీ పాంటింగ్

**మైదానంలో, వెలుపల అయ్యర్ ఎంతో మెరుగయ్యాడు**

**అయ్యర్ ఆటతీరులో ఎంతో పరిణతి కనిపిస్తోంది**

**సుదీర్ఘ టోర్నమెంట్‌లో ఫామ్ హెచ్చుతగ్గులు సహజం**

**చివరి మ్యాచ్‌లో అయ్యర్ ఫామ్‌లోకి వస్తాడని నమ్మకముంది**

**భారత జట్టులో అయ్యర్ లేకపోవడంపై పాంటింగ్ ఆశ్చర్యం**

భారత టీ20 జట్టు తదుపరి కెప్టెన్ రేసుపై పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కేవలం జట్టులోకి పునరాగమనం చేయడమే కాకుండా.. సూర్యకుమార్ యాదవ్ తర్వాత భారత టీ20 జట్టుకు కెప్టెన్ అయ్యే అన్ని అర్హతలూ ఉన్నాయని పాంటింగ్ మద్దతు ప్రకటించాడు.

రేసులో అయ్యర్

భారత టీ20 కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యర్ ముందున్నాడని రికీ పాంటింగ్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ టోర్నీ ప్రారంభంలో అయ్యర్ ఎంతటి నాణ్యమైన ఆటగాడో అందరం చూశామని గుర్తు చేశారు. ప్రస్తుతం మైదానం, వెలుపలా అతడు ఉన్న స్థితిని బట్టి చూస్తే కెప్టెన్సీకి సరైన ఎంపికగా కనిపిస్తున్నాడని అభిప్రాయపడ్డాడు.

ఆటలో పరిణతి

అయ్యర్ తన కెరీర్‌లో మునుపెన్నడూ లేనంత పరిణతి చెందిన ఆటగాడిగా మారాడని పాంటింగ్ కొనియాడాడు. ప్రస్తుతం అతడు తన ఆటపై పూర్తి నియంత్రణతో ఉన్నాడని చెప్పాడు. ఐపీఎల్ లాంటి సుదీర్ఘమైన లీగ్‌లో 14 మ్యాచ్‌ల పాటు ఒకే రకమైన స్థిరత్వాన్ని కొనసాగించడం ఎవరికైనా కష్టమేనని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ హెచ్చుతగ్గులు రావడం సహజమేనని అయ్యర్ ఇటీవలి పేలవ ఫామ్‌ను సమర్థించాడు.

తిరిగి పుంజుకుంటాడు

పంజాబ్ కింగ్స్ వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్నప్పటికీ.. లక్నోతో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో అయ్యర్ కచ్చితంగా పుంజుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు. ఆఖరి మ్యాచ్‌లో అయ్యర్ నిలబడి భారీ స్కోరు సాధిస్తే.. జట్టు విజయం సాధించే అవకాశాలు మెరుగవుతాయన్నాడు. అయ్యర్ కెప్టెన్సీ శైలి కూడా ఈ సీజన్‌లో ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించాడు.

సెలక్టర్ల నిర్ణయంపై ఆశ్చర్యం

గత కొన్నేళ్లుగా టీమ్ఇండియా ఎంపికలో శ్రేయస్ అయ్యర్ పేరు లేకపోవడం తనను ఎప్పుడూ ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉందని పాంటింగ్ ఓపెన్‌గా చెప్పాడు. ఈ ఐపీఎల్ ప్రదర్శన తర్వాత సెలక్టర్లు కచ్చితంగా అయ్యర్ పేరును పరిగణనలోకి తీసుకుంటారని భావిస్తున్నట్లు తెలిపాడు. కేవలం జట్టులోకి తీసుకోవడమే కాకుండా.. అతని పేరు పక్కన కెప్టెన్సీ ట్యాగ్ పెట్టడంపై కూడా ఆలోచన చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నాడు.

కెప్టెన్సీకి సరైన సమయం

భారత జట్టులోకి అంత తేలిగ్గా రీ-ఎంట్రీ ఇవ్వలేమని, భారీగా పరుగులు సాధిస్తేనే అది సాధ్యమవుతుందని పాంటింగ్ అంగీకరించాడు. అయితే అయ్యర్ ప్రస్తుతం తన వయసు, ఆట పరంగా కెరీర్‌లోనే అత్యుత్తమ దశలో ఉన్నాడని విశ్లేషించాడు. ఒకవేళ భారత టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అయ్యర్‌ను వరిస్తే.. అతడు ఆ అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటాడని పాంటింగ్ ధీమా వ్యక్తం చేశాడు.



# ముంబైతో మ్యాచ్... కోల్‌కతా విజయలక్ష్యం 148

**నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసిన ముంబై**

**చివరి రెండు ఓవర్లలో 32 పరుగులు రాబట్టిన ముంబై**

**కాసేపు మ్యాచ్‌కి వర్షం అంతరాయం**



ఐపీఎల్ 2026లో భాగంగా వాంఖేడే స్టేడియం వేదికగా తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. టాస్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. ఒక దశలో 6 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయిన ముంబై కష్టాల్లో పడింది. దీంతో బ్యాట్స్‌మెన్ ఆచితూచి ఆడారు. మధ్యలో వర్షం కూడా మ్యాచ్‌కి అంతరాయం కలిగించింది. ఆ తర్వాత గంటలోపు మ్యాచ్ తిరిగి ప్రారంభం కావడంతో ఓవర్లలో కోత పెట్టలేదు. ముంబై చివరి రెండు ఓవర్లలో 32 పరుగులు రాబట్టింది. శివమ్ దుబే వేసిన 19వ ఓవర్లో 13 పరుగులు, కార్తీక్ త్యాగి వేసిన చివరి ఓవర్లో 19 పరుగులు వచ్చాయి. దీంతో ముంబై కోల్‌కతా ఎదుట 148 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. టాపార్డర్ పూర్తిగా విఫలమైంది. చివరలో వచ్చిన కార్బిన్ బాష్ 18 బంతుల్లో 32 పరుగులు చేశాడు. ఇందులో రెండు సిక్సులు, మూడు ఫోర్లు ఉన్నాయి. హార్దిక్ పాండ్య 27 బంతుల్లో 26 పరుగులు, తిలక్ వర్మ 32 బంతుల్లో 20 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ 7 ఓవర్లు పూర్తయ్యేసరికి రెండు వికెట్లు కోల్పోయి 54 పరుగులు చేసింది.

# వైభవ్ సూర్యవంశీ మైండ్ సెట్ కూడా భిన్నంగా ఉంది: కుంబ్లే

**ఐపీఎల్ లో విధ్వంసం సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ**

**ఐపీఎల్ ఒకే సీజన్ లో 59 సిక్సర్లు బాదిన క్రిస్ గేల్**

**ఇప్పటికే 53 సిక్సర్లు కొట్టిన సూర్యవంశీ**

**రాజస్థాన్ ప్లేఆఫ్స్ కు అర్హత సాధిస్తే గేల్ రికార్డును సూర్యవంశీ బ్రేక్ చేస్తాడన్న కుంబ్లే**

ఐపీఎల్ 2026 సీజన్‌లో తన విధ్వంసంతో ప్రపంచ క్రికెట్‌ను ఆకర్షిస్తున్న రాజస్థాన్ రాయల్స్ 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై టీమిండియా లెజెండ్, మాజీ క్రికెటర్ అనిల్ కుంబ్లే ప్రశంసల జల్లు కురిపించారు. విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ పేరిట ఉన్న ఒక చారిత్రాత్మక ఐపీఎల్ రికార్డును బ్రేక్ చేసే సత్తా ఈ టీనేజ్ క్రికెటర్‌కు ఉందని ఆయన జోస్యం చెప్పారు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధికంగా 59 సిక్సర్లు కొట్టిన రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉండగా.. నిన్న లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 6 సిక్సర్లు బాదడం ద్వారా వైభవ్ ఈ సీజన్‌లో తన మొత్తం సిక్సర్ల సంఖ్యను ఇప్పటికే 53కి చేర్చాడు. రాజస్థాన్ రాయల్స్ జట్టు లీగ్ దశలో మరో మ్యాచ్ ఆడాల్సి ఉందని, ఒకవేళ ఆ జట్టు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే మాత్రం క్రిస్ గేల్ రికార్డును వైభవ్ కచ్చితంగా బ్రేక్ చేస్తాడని కుంబ్లే అభిప్రాయపడ్డారు. మైదానంలో వైభవ్ బ్యాటింగ్ శైలి, ముఖ్యంగా దిగ్వేశ్ రాఠీ బౌలింగ్‌లో కవర్ మీదుగా అతను అత్యంత సులువుగా కొట్టిన సిక్సర్లను చూస్తే అతనిలోని 'స్పెషల్ ట్యాలెంట్'కు ముగ్ధుడనయ్యానని, ఆ నైపుణ్యాన్ని పొగడటానికి మాటలు రావడం లేదని కుంబ్లే కొనియాడారు. కేవలం ఆటలోనే కాకుండా వైభవ్ మైండ్ సెట్ కూడా చాలా భిన్నంగా ఉందన్న ఆయన.. ఈ చిన్న వయసులోనే పెద్ద స్టార్ అయినప్పటికీ ప్రతీసారి ఎంతో పరిపక్వతతో, అణకువతో మాట్లాడుతున్నాడని అభినందించారు. ఈ లక్షణాలన్నీ వైభవ్ సూర్యవంశీ క్రికెట్‌లో చాలా సుదీర్ఘమైన, అద్భుతమైన కెరీర్‌కు సిద్ధమయ్యాడనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని అనిల్ కుంబ్లే విశ్లేషించారు.



మన దునియా

## బాలయ్య సినిమాలో మంచు మనోజ్.. తన గాడ్ ఫాదర్ అంటూ మనోజ్ భావోద్వేగం

బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్లో తెరకెక్కుతున్న చిత్రం

ఈ ప్రాజెక్ట్‌లోకి ఎంటరైన మంచు మనోజ్


ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఈ సినిమాతో నిజమవుతోందన్న మనోజ్



నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'చీదీఖ-111' నుంచి టాలీవుడ్‌ను ఊపేసే ఒక సెన్సేషనల్ అప్‌డేట్ బయటకు వచ్చింది. గతంలో వీరి కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడంతో ఈ కొత్త ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మరోవైపు, నటుడు మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ను ఈ ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానిస్తూ చిత్ర బృందం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగమవడంపై మంచు మనోజ్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన జీవితంలో ఎంతో ఆశగా కోరుకున్న అత్యంత ప్రత్యేకమైన బహుమతి ఈ పుట్టినరోజున లభించిందని, తన గాడ్ ఫాదర్, లయన్ నందమూరి బాలకృష్ణతో కలిసి నటించాలనే ఎన్నో ఏళ్ల నిరీక్షణ, కల ఈ సినిమాతో నిజమవుతోందని రాసుకొచ్చారు. భవిష్యత్తులో ఎన్ని సినిమాలు చేసినా బాలయ్య అన్నతో, గోపీచంద్ మలినేని గారితో ఉన్న అనుబంధం వల్ల ఈ సినిమా తన హృదయంలో ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అలాగే థియేటర్లలో ప్రేక్షకులకు ఒక పెద్ద పండగ లాంటి విందు ఉండబోతోందని, చూసే ప్రతి క్షణం ఈ నిరీక్షణకు తగినట్టుగా ఉంటుందని అభిమానులకు మనోజ్ పక్కా ప్రామిస్ చేశారు. అయితే, ఈ సినిమాలో మనోజ్ పోషిస్తున్న పాత్రపై చిత్ర బృందం ఇంకా సస్పెన్స్ కొనసాగిస్తున్నప్పటికీ, ఆయన ఒక పవర్‌ఫుల్ విలన్ పాత్రలో బాలయ్యను ఢీకొట్టబోతున్నట్లు ఫిలిం నగర్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో 'మిరాయ్', 'భైరవం' వంటి చిత్రాల్లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలతో వరుస విజయాలు అందుకున్న మనోజ్... ఇప్పుడు బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమాలో విలన్‌గా నటిస్తుండటం విశేషం. గతంలో మనోజ్ నటించిన 'ఊ కొడతారా.. ఉలిక్కి పడతారా' చిత్రంలో బాలయ్య ఒక పవర్‌ఫుల్ రోల్ చేయగా, ఇప్పుడు బాలయ్య సినిమా కోసం మనోజ్ ఏకంగా విలన్‌గా రంగంలోకి దిగడం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను డబుల్ చేసింది.

## 'డ్రాగన్'గా ఎన్టీఆర్.. అంచనాలు పెంచేసిన ఫస్ట్ గ్లింప్స్!

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. దర్శకుడు ప్రశాంత్ నీల్ తో ఎన్టీఆర్ చేస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా నిన్న రాత్రి చిత్రబృందం ఈ సినిమా టైటిల్ తో పాటు ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఏకంగా 4 నిమిషాల 28 సెకన్ల నిడివి గల వీడియోను అభిమానులతో పంచుకున్నారు. ఈ గ్లింప్స్ ద్వారా 'డ్రాగన్' ప్రపంచాన్ని, అందులోని ప్రధాన పాత్రలను దర్శకుడు ప్రశాంత్ నీల్ పరిచయం చేశారు. 1967 కాలం నాటి నల్లమందు తోటలు, ప్రమాదకరమైన డ్రగ్ మాఫియా, ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ వంటి అంశాలతో కథ నడుస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచంలో నల్లమందును అత్యధికంగా పండించే ఆఫ్ఘనిస్థాన్, గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ 'లూగర్' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి 'ప్రధాన హంతకుడు'గా ఆయన పాత్రను పరిచయం చేశారు. లీన్ అండ్ రఫ్ లుక్‌లో, గంభీరమైన స్వరం తో తారక్ అదరగొట్టారు. "దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు. ట్రిగ్గర్ నొక్కగానే మరిచిపోవడం. నిద్రపోయినప్పుడు నేను చంపినవాళ్ల ముఖాలు నా కలలోకి రావు. మిగిలున్న శత్రువుల ముఖాలే కనబడతాయి. పొరపాటున కూడా నువ్వు నా కలలోకి రావొద్దు" అంటూ ఆయన చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ కథలో విలన్‌లను అడ్డుకునే నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్‌ను పరిచయం చేశారు. ఆయనతో పాటు మలయాళ నటుడు బిజూ మీనన్, అశుతోష్ రాణా, అన్షుమన్ పుష్కర్ వంటి ఇతర కీలక పాత్రలను కూడా ఈ గ్లింప్స్‌లో చూపించారు. హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తోంది. ప్రశాంత్ నీల్ తన గత చిత్రాలైన 'కేజీయఫ్', 'సలార్' తరహాలోనే ఈ సినిమాకు కూడా డార్క్ థీమ్‌ను ఎంచుకున్నారు. రవి బస్రూర్ నేపథ్య సంగీతం, భువన్ గౌడ విజువల్స్ ఆకట్టుకున్నాయి. ఈ గ్లింప్స్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేసిందనడంలో సందేహం లేదు.






## జపాన్‌పై ప్రేమతో.. తన కొత్త స్నేహితులను పరిచయం చేసిన ఎన్టీఆర్

అసాహి, యూహీ అనే తన కొత్త పెంపుడు పక్షులను పరిచయం చేసిన ఎన్టీఆర్

జపాన్‌పై తనకున్న ప్రేమకు గుర్తుగా వాటికి ఆ పేర్లు పెట్టినట్లు వెల్లడి

గతంలో 'ఆర్ఆర్ఆర్' చూసి ఓ జపాన్ అభిమాని తెలుగు నేర్చుకోవడం కదిలించిందని వ్యాఖ్య

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్న తారక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ తన పుట్టినరోజున అభిమానులకు ఓ ప్రత్యేకమైన కానుక ఇచ్చారు. తన ఇంట్లోకి కొత్తగా వచ్చి చేరిన ఇద్దరు స్నేహితులను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచయం చేశారు. అవి రెండు అందమైన పక్షులు. వాటికి 'అసాహి', 'యూహీ' అని నామకరణం చేశారు. ఈ పేర్లు జపాన్‌పై తనకున్న ప్రేమకు ప్రతిబింబం అని తారక్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో 'దేవర: పార్ట్ 1' సినిమా ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ జపాన్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అక్కడి అభిమానులు చూపిన అపూర్వ ఆదరణకు ఆయన ఫిదా అయ్యారు. ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్' సినిమా చూసి ఓ జపాన్ అభిమాని తెలుగు నేర్చుకున్నారని తెలిసి ఎంతో కదిలిపోయానని అప్పట్లో ఓ వీడియోలో పంచుకున్నారు. 2022లో 'ఆర్ఆర్ఆర్' చిత్రం జపాన్‌లో ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే, ఎన్టీఆర్ తన తదుపరి చిత్రం 'డ్రాగన్'తో రాబోతున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఈ చిత్రంలో గ్లోబల్ ఓపియం యుద్ధం నేపథ్యంలో సాగే కథలో, ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీకి చెందిన ప్రధాన హంతకుడి (అసాసిన్) పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com